# మదనపల్లెకు క్రిష్ణాజలాలు రాక

## పూజలు అందుకొన్న క్రిష్ణాజలాలు

మదనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :



మదనపల్లెకు హంద్రీ-నీవా కాలువ ద్వారా సోమవారం క్రిష్ణాజలాలు మదనపల్లెకు చేరాయి. ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్న క్రిష్ణాజలాలు ఎట్టకేలకు మదనపల్లెకు రావడంతో స్థానిక ప్రజలు పూజలు చేశారు. సత్యసాయిజిల్లా కదిరి నియోజకవర్గంలోని చెర్లోపల్లి రిజర్వాయర్ నుంచి 150టూసెక్కుల నీరు గతనెల తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని ప్రవేశించాయి. అక్కడ నుంచి మొలకలచెరువు, పిటిఎం, బి.కొత్తకోట, కురబలకోట మండల్లాలోని హంద్రీ-నీవా కాలువ ద్వారా మదనపల్లెకు ప్రవహించాయి. పుంగనూరు బ్రాంచ్ కెనాల్ ద్వారా డిసెంబర్ 2వ వారానికి కుప్పంకు క్రిష్ణాజలాలు తీసుకునేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. మదనపల్లె మార్గం ద్వారానే ఈ జలాలు కుప్పంకు వెళ్ళనుండడంతో భూగర్భజలాలు పెరుగుతాయని పలువురు చెబుతున్నారు. కుప్పంకు నీళ్ళు వెళ్ళిన సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డిలతో ప్రారంభించనున్నారు. వర్షాకాలంలో క్రిష్ణాజలాలు రావడం వల్ల భూగర్భజలాలు పెరిగి బోర్లుల్లో సంవృద్ధిగా నీళ్ళు ఉంటాయని రైతులు చెబుతున్నారు.

## మార్కెట్‌యార్డులో పేదలకు అన్నదానం

మదనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :



ఏరీస్ 54వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా మార్కెట్‌యార్డులో సోమవారం పేదలకు మార్కెట్ యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి చేతుల మీదుగాను అన్నదానం చేశారు. ఏరీస్ ఆగ్రోలిమిటెడ్ ముంబైలో గత 54సంవత్సరాలుగా అమెరికాలోని ఫ్లోరిడా యూనివర్శిటి వారి సహకారంతో చిలేటెడ్ టెక్నాలజీతో దేశంలో అగ్రోమింగ్, చిలమన్ తదితర పాంట్లు న్యూట్రిన్స్ తయారు చేస్తున్నారు. 82రకాల సూక్ష్మ పోషక పదార్థాలు ఉత్పత్తులను దేశ రైతాంగానికి అందిస్తూ భూసారంకు కృషి చేస్తున్నారు. నేటికి 54వసంతాలు పూర్తి అయిన సందర్భంగా అన్నదానం చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కంపెనీ ఎగ్జిక్యూటీవ్, ఉపాధ్యక్షులు జయప్రదీప్, రత్తయ్య, వేణుమాదవ్,శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ ఆటోలకు పిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

### సిపిఐ, ఏఐటియుసి నాయకులు డిమాండ్

మదనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :



గ్యాస్ ఆటోలకు పిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఏఐటియుసి, సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారంబజాజ్‌షోరూమ్‌వద్దధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మురళి, సూరి, దేవ, రెడ్డప్ప, ఖాదర్‌బాషాలు మాట్లాడుతూ పట్టణంలో బజాజ్ షోరూమ్ వద్ద 200లకు పైగా గ్యాస్ ఆటోలను కొనుగోలు చేసి పట్టణంలో తిప్పుతున్నారన్నారు. ఈ ఆటోలకు నక్కలదిన్నెలో ఉన్న పెట్రోల్ బంకులో మాత్రమే గ్యాస్ పిల్లింగ్ ఉందని ఇక్కడ పంపు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల రెండు, మూడు రోజులు ఆటోలు ఖాళీగా నిలుపుకోవాల్సి వస్తుందన్నారు. ఆటోలు నిలుపుకోవడం వల్ల పైనాన్స్ సక్రమంగా చెల్లించలేకపోతున్నారన్నారు. గ్యాస్ పిల్లింగ్‌స్టేషన్ సక్రమంగా లేనపుడు మీ ఆటోలను మీరే తీసుకుపోవాలని షోరూమ్ మేనేజర్లను నిలదీశారు. గ్యాస్ పిల్లింగ్ సమస్య తీర్చకపోతే ఆటోలు షోరూమ్ వద్ద నిలిపివేస్తామనితెలిపారు.

## యువగళం పాదయాత్రతో పార్టీ బలోపేతం

### మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మదనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :
యువగళం పాదయాత్ర పున:ప్రారంభం కావడంతో తెలుగుదేశం పార్టీ బలోపేతమై అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం టిడిపి పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరితో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు విసుకుచెందుతున్నారన్నారు. 2024 ఎన్నికల్లో వైకాపాకు బుద్ధిచెప్పి టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. న్యాయవాదులు చేస్తున్న కోర్టు బైకాట్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు. ప్రజల ఆస్తులపై ప్రభుత్వ పెత్తనం ఏంటని ప్రశ్నించారు. సమిష్టి ఆస్తులు, టైటిల్‌డీడ్ విషయంలో రెవెన్యూ అధికారులు ఇవ్వడం తప్పని అధికారులపై ఒత్తిడి తెచ్చి అసలైన పట్టాదారులకు అన్యాయంజరిగే అవకాశం ఉందని, న్యాయవ్యవస్థ ద్వారా అసలైన వారికి న్యాయం జరుగుతుందన్నారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన తవళం శివాలయం

నిమ్మనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :
కార్తీక మాసం పౌర్ణమిరోజు సందర్భంగా సోమవారం నిమ్మనపల్లె మండలం తవళం శివాలయం శివనామస్మరణలతో మారుమ్రోగింది. పలు రకాల దీపాలతో శివపార్వతులకు పలువురు మహిళలు దీపారాదన చేశారు. కళ్యాణ మండపంలో పలువురు మహిళలు కేథరానాథ్ నోములు నోచుకొన్నారు. చైర్మెన్ మేస రామక్రిష్ణ, ధర్మకర్త రెడ్డప్పరెడ్డి, సర్పంచ్ రెడ్డప్ప, వేద పండితులు సత్యశేఖర్‌స్వామిలు పాల్గొన్నారు. ఎస్ఐ రామక్రిష్ణ బందోబస్తు నిర్వహించారు. ఆర్టీసి బస్సులు నడవకపోవడంతో ప్రత్యేకంగా భక్తులు ఇబ్బందులు పడ్డారు. సోమవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే రాటకొండ శోభమ్మ, బాబురెడ్డిలచే ఘనంగా శివపార్వతులు కళ్యాణోత్సవం జరిగింది.

# అభివృద్ధి పనులపై సమీక్ష

దువ్వూరు, నవంబరు 27, ప్రభాతవార్త:
మండల పరిధిలో వివిధ శాఖలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మండల ప్రత్యేక అధికారి ఓబులేసునందన్, తహసీల్దారు రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డిలు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి ఉంచాలని వచ్చే నెలలో గృహ ప్రవేశాలు జరిగేలా చూడాలన్నారు. అలాగే రెవెన్యూ అంశాలపై తహసీల్దారు మాట్లాడుతూ భూములకు చెందిన రీ సర్వే, అసైన్‌మెంట్ తదితర వాటి గురించి నివేదికలు సకాలంలో అందజేయాలన్నారు. గ్రామ సచివాలయాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

బద్వేలు అర్బన్ , నవంబర్27ప్రభాతవార్త : కార్తీ క సోమవారం సందర్భంగా సందర్భంగా పట్టణంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం తెల్లవారుజామునుంచే అధిక సంఖ్యలో భక్తులు శివాలయానికి చేరుకుని కార్తీక దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. సోమవారం మధ్యాహ్నానికి పౌర్ణమి వెళ్లిపోవడంతో ఆదివారం రాత్రి శివాలయాలలో దీపాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దీపాలు వెలిగించి శివుడిని ప్రార్థించారు. రూపరాంపేట ,చెన్నంపల్లె, నాగులచెరువు, వద్ద వెలసిన శ్రీ పర్వత వర్థిని రామలింగేశ్వర స్వామి (శివాలయం) శివాలయాలతో పాటు దీపాలు వెలిగించేందుకు కూడా వసతి లేని పున: నిర్మాణానికి సహకరించిన శివ టెక్స్‌టైల్స్ తులసి వెంకట శివనారాయణ సతీమణి ఇందుమతి, సీనియర్ న్యాయవాది పీవీఎన్. ప్రసాద్, సతీమణి రమాదేవి, మేడా చంద్రశేఖర్ సతీమణి హైమావతి, పలువురు ప్రత్యేక ఉభయదారులకు ఆలయ కమిటి మరియు నిర్వాహకులు శివుని సన్నిథిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఫొటో ఉంది:

## ఎరువులు, పురుగు మందుల దుకాణాలు తనిఖీ

### - ఏవో మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి

జమ్మలమడుగు, నవంబరు 27, ప్రభాతవార్త: ముద్దనూరు మండలంలోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎరువుల నమూనాలు సేకరించి నాణ్యత ప్రమాణాలు పరిశీలన కోసం ల్యాబ్‌కు పంపుతున్నట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రతి డీలరు స్టాక్ రిజిస్టరు సక్రమంగా రాసి ఉంచుకోవాలన్నారు. నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు పంపిణీ చేయాలని అధిక దరలకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. రైతులకు అమ్మిన వస్తువులకు రసీదులు తప్పకుండా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డీలర్లు పాల్గొన్నారు.



## పులివెందుల అర్బన్ ఎస్సైగా అరుణ్‌రెడ్డి



పులివెందుల రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త : పులివెందుల అర్బన్ ఎస్సైగా అరుణ్‌రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. చింతకొమ్మదిన్నె పోలీసుస్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు.

## నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయండి



పులివెందుల రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిలు సూచించారు. పులివెందులలోని పలు ప్రాంతాల్లో సోమవారం వారు పర్యటించారు. పాత సంతమార్కెట్‌లో జరుగుతున్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. బాకరాపురంలో జరుగుతున్న సిమెంటు రోడ్డు పనులను, భూగర్భ డ్రైనేజి నిర్మాణాలను చూశారు. త్వరగా పూర్తి చేయించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, ఇంజినీరు నిత్యానందరెడ్డి, టౌన్‌ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు పీజీ విద్యను



## దూరం చేసిన ప్రభుత్వం

వేంపల్లె, నవంబర్ 27, ప్రభాతవార్త : పేద విద్యార్థులకు పీజీ విద్యను రాష్ట్ర ప్రభుత్వం దూరం చేసిందని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ పేద విద్యార్థుల పట్ల శకునిమామ, కంసమామలా తయారయ్యారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, దివ్యాంగులైన పేద విద్యార్థుల కోసం 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత విద్య అభ్యసించేందుకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాలు, స్కాలర్‌షిప్‌లు ప్రవేశపెట్టిందన్నారు. జగన్ ప్రభుత్వం వీటిని పేర్లు మార్చి జగనన్న విద్యాదీవెన, వసతిదీవెనగా పేరు మార్చిందన్నారు. ఈ పథకాలు పీజీ విద్యార్థులకు వర్తించవని, అందుకు జీవోనెం.77ను జారీ చేసిందన్నారు. దీంతపేద విద్యార్థులు ఫీజులు చెల్లించలేక పీజీ విద్యను దూరమయ్యారన్నారు. అలాగే అందుకు సంబంధించిన రూ.550కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు వివరించారు. జీవోనెం.77ను వెంటనే ఉపసంహరించుకుని విద్యా,వసతి దీవెన పథకాలు, పీజీ విద్య అమలులోకి తేవాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

దువ్వూరు, నవంబరు 27, ప్రభాతవార్త: కార్తీక సోమవారం పౌర్ణమి సందర్భంగా మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా శివాలయాల్లో భక్తులు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. దువ్వూరులోని శ్రీభీమలింగేశ్వరస్వామి ఆలయంలో ఎక్కువ సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. అలాగే తెల్లవారుజాము నుంచే దీపాలు వెలిగించారు. నీలాపురం సమీపంలోని శివాలయంలోనూ, వల్లూరెడ్డిపేటలోని త్రిపీటకాలయంలో పూజలు



## శివ నామస్మరణతో హోరెత్తిన శ్రీభమరాంభిక మల్లికార్జున స్వామి ఆలయం



పీలేరు, నవంబరు 27 ప్రభాతవార్తః స్థానిక శివాలయం వీధిలో శ్రీభమరాంభిక మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా వేకువ జాము నుంచి భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ప్రత్యేక ప్రార్ధనలుతో అత్యంత భక్తి శ్రద్దలతో కార్తీకదీపాలు వెలిగించారు. కార్తీకమాసం రెండో సోమవారం కార్తీక పౌర్ణమి కావడంతో భక్తులతో ఆలయం పోటెత్తింది. శివనామస్మరణలతో ఆయలం హోరెత్తింది. అలయ కమిటీ సభ్యులు, అర్చకులు కుమారస్వామి స్వామికి అభిషేకాలు, అర్చనలు తో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కార్తీకమాసం నోములు నోచుకునేందుకు వచ్చిన భక్తులకు అర్చకుల బందం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు గౌరీదేవి కథ వినిపించి భక్తులచే నోములు నోచుకున్నారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ కమిటీ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్తీక పండుగను పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంజయ్‌గాంధీ ప్రభుత్వ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తపరీక్షలు



పీలేరు, నవంబరు 27 ప్రభాతవార్తః స్థానిక సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో రెడ్ రిబ్బన్‌క్లబ్ , జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రేగళ్ల పీహెచ్‌సీ కి చెందిన ఏఎన్ఎం రమాదేవి , ఆశవర్కర్లు విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మానవశరీరంలో రక్తం ఒక ముఖ్యమైన అంశం దానిని చక్కగా కాపాడుకోవాలని సూచించారు. పౌష్టికాహారంలో భాగంగాఆకుకూరలు పండ్లు కూరగాయలు గుడ్లు, చాపలు వంటి ఆహారం ద్వారా రక్త నాణ్యతను పెంచుకోవచ్చని తెలియజేశారు. ఈకార్యక్రమంలో విద్యార్తులకు హిమోగ్లోబిన్ మరియు బ్లడ్ షుగర్, పరీక్షలు చేసి విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కలిగించారు. విద్యార్థులు బ్లడ్ గ్రూపింగ్ చేసి వారికి రక్త గ్రూపును తెలియజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల రెడ్‌రిబ్బన్‌క్లబ్ సమన్వయకర్త రాధాకష్ణ, ఎన్ఎస్ఎస్ అధికారులు సుధాకర్‌రెడ్డి, ఎల్లయ్య రేగళ్ల పీహెచ్‌సీ సిబ్బంది విద్యార్తులు పాల్గొన్నారు.

## బాజాపా ఓబీసీ మోర్చా కార్యదర్శిగా వెంకటాద్రి



కేవి.పల్లె, నవంబరు 27 ప్రభాతవార్తః అన్నమయ్య జిల్లా బాజాపా ఓబీసీ మోర్చా కార్యదర్శిగా తిమ్మాపురం వెంకటాద్రిని నియమిస్తూ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా ఆమోర్చా అధ్యక్షులు రేవన శివప్రసాద్ నూతన జిల్లా కార్యవర్గం నందు నియమించామన్నారు. ఈసందర్బంగా వెంకటాద్రి మాట్లాడుతూ వెనకబడతరగతులకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలుపైన అవగాహన పెంచి పార్టీని బలోపేతానికి కషిచేస్తానన్నారు.
ఫోటోరైటప్ః బాజాపా ఓబీసీ మోర్చా కార్యదర్శిగా వెంకటాద్రి(5)

## అర్హులందరికి సంక్షేమ పథకాలు

# అందించడమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, నవంబరు 27 ప్రభాతవార్తః మండలంలోని తలపుల పంచాయతీలో పరిధిలో ఉదయం నుంచే ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అడవిపల్లె, చింతలబైలు, జంగంపల్లె, చిన్నయ్యగారిపల్లె, నగిరి, సాములవారిపల్లె, భయ్యారెడ్డిగారిపల్లె, వరగంరెడ్డిగారిపల్లె, తలపులలోగడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివద్ధి సంక్షేమ పథకాలు చదివి వినిపించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వందశాతంఅమలుచేసిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. ప్రజలు గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని గమనించాలి, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలన్నారు. అనంతరం కార్తీక పౌర్ణమి పునరస్కరించుకుని శ్రీమద్గుండాల మల్లేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సతీష్‌రెడ్డి, సర్పంచిలు శిరీషా, మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటరమణనాయుడు, ఉదయ్‌కుమార్, ఆనంద్, నాయకులు అబ్బవరం అమరనాధరెడ్డి,చక్రపాణిరెడ్డి, మస్తాన్, హరినాయుడు, అమరనాధనాయుడు, తిమ్మయ్య, జయబ్బనాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ వలంటీర్లు, గహసారధులు అధికారులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి..



కడప వైద్యవిభాగం, నవంబరు 27, ప్రభాతవార్త: కడప రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని రైల్వే బోర్డు సభ్యులు పులివెందుల వైసీపీ మైనార్టీ నాయకులు షామీర్ బాషా చెప్పారు. సుమారు రూ.45కోట్లతో కడప రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద పంపుతున్నట్లు చెప్పారు. స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన కడప రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి పర్యవేక్షించారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీంలో భాగంగా త్వరలో 1వ ఫ్లాట్ ఫారం టికెట్ కౌంటరు ఇతర విభాగాలను కాస్త ముందుకు తీసుకెళ్లి విస్తరిస్తున్నారు. కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, ప్రత్యేక దృష్టి సారించి అమృత్ భారత్ స్కీం కింద కడప స్టేషన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించారని చెప్పారు. రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్ జరుగుతున్న అభివృద్ధి పనులను దగ్గరుండి చూపించారు.

## కార్తీక పౌర్ణమి వేళ వృద్దుల కళ్లలో వెలుగులు నింపిన కల్లూరి



కడప వైద్యవిభాగం, నవంబరు 27, ప్రభాతవార్త: కడప నగరం రాజంపేట రోడ్డులోని చౌడమ్మ వృద్దాశ్రమంలోని అనాథలకు, వృద్దులకు కార్తీక పౌర్ణమి సందర్భంగా రుచికరమైన భోజనం, స్వీట్లు, పండ్లతో కూడిన ఆహారాన్ని అందించి వారి కళ్లలో పౌర్ణమి వెలుగులు నింపినట్లు ప్రముఖ రచయిత, సామాజిక సేవాతత్పరుడు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కల్లూరి బాల ఎల్లారెడ్డి తెలిపారు. ప్రతి నెలా అవసరమైన చోట ఇలాంటి కార్యక్రమాలతో పాటు, సామాజిక అవసరమైన కార్యక్రమాలను కూడా మా మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని విశ్రాంత ఉప విద్యాధికారి నాగమునిరెడ్డి తెలిపారు.

## కార్తీకపౌర్ణమిరోజు వేద మంత్రాల మధ్య ప్రారంభం

నిమ్మనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :
నిమ్మనపల్లె మండలం కొండయ్యగారిపల్లె గ్రామంలో బిసి వర్గానికి చెందిన పేద యువకుడు ఏడేళ్ళ క్రితం పల్లపురెడ్డిబాబు(30) తమకు ఇష్టదైవమైన సొప్పలమ్మ గుడి ఉన్నతాశయంతో గుడిపనులు ప్రారంభించాడు. అకస్మికంగా తనయుడు రెడ్డిబాబు చనిపోగా మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలుకలరు. ఆ సమయంలో గ్రామంలో పలువురు ఆయన మృతిపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఇంతలో తల్లిదండ్రులు పల్లపు పద్మావతి, రెడ్డప్పలు స్వయం కృషితో నేటికి పూర్తి చేసి కార్తీకపౌర్ణమి రోజు వేదమంత్రాల మధ్య పండితులచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు మధ్య ఆలయాన్ని ప్రారంభించారు. ఈ అమ్మవారి దేవాలయ గ్రామానికి ఉత్తరాన పలువురిని ఆకర్షించే విధంగా రూ.25లక్షలు నిర్మాణానికి ఖర్చు అయినట్లు దేవాలయ ధర్మకర్త రెడ్డప్ప తెలిపారు. ఈదేవాలయంకు పలువురుతమ వంతుసాయం చేసినట్లు దేవాలయంకు శాశ్విత పూజారిగా పల్లవు ఆనంద్‌ను నియమించినట్లు దాత తెలిపారు. మండలంలో సొప్పలమ్మ దేవాలయం లేకపోవడంతో నూతనంగా ఈ గుడి నిర్మాణం జరిగడంతో పలువురు సంతోషపడుతున్నారు. ఈ దేవాలయ ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, జనసేన రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి, మాజీ ఎంపిపి రెడ్డప్పరెడ్డి, బారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## ఓట్ల అవకతవకలపై కలెక్టరుకు వినతి..

### - తెదేపా నేతలు

కడప వైద్యవిభాగం, నవంబరు 27, ప్రభాతవార్త: కడప నియోజకవర్గానికి సంబంధించిన ఓట్లు అవకతవకలపై మా పర్యవేక్షణలో జరిగిన భారీగా ఓట్లు అవకతవకలపై ఆధారాలతో సహా జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేయడం జరిగింది. సోమవారం ఉదయం టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మడికయ్యల శివాలయంలో ఘనంగా పౌర్ణమి పూజలు



మదనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :
మదనపల్లె పట్టణంలోని మడికయ్యల శివాయంలో సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా పౌర్ణమి పూజలు మహిళలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మడికయ్యల శివాలయం, మంజునాథ్‌స్వామి ఆలయం, యోగబోగేశ్వరస్వామి ఆలయం, ఇతర శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్తీకసోమవారంలోరెండవ సోమవారం కావడంతో కేథరీనాథ్ పూజలు నిర్వహించారు.ప్రధాన అర్చకులు విశ్వేశ్వరప్రసాద్, మురళి, జనార్థన్‌లువచ్చినభక్తులకుతీర్థప్రసాదాలు అందజేశారు.ఈపూజల్లో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## మదనపల్లె టూటౌన్ ఎస్ఐగా ఇనయతుల్లా



మదనపల్లెక్రైం, నవంబర్ 27 ప్రభాతవార్త : మదనపల్లె రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఎస్.ఇనయతుల్లా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన రాయచటీ అర్బన్ పిఎస్‌లో రిజర్వుడ్ ఎస్ఐగా పనిచేసేవారు. ఎస్పి క్రిష్ణారావు ఆదేశాల మేరకు బదిలీపై మదనపల్లె రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలగకుండా, నేరాలపై నిఘా పెంచుతామని తెలిపారు.

## అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి కళ్యాణోత్సవం

రామసముద్రం, నవంబర్ 27 ప్రభాతవార్త :
మండలంలోని చెంబకూరు పంచాయితీలోని కోటవీధిలోని అన్నపూర్ణసమేతకాశీవిశ్వేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం శంకర్ శాస్త్రీ ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికంగా పాల్గొని పూజలు నిర్వహించారు.

## సంక్షమే పథకాలు పేదలకు అందాలి

రామసముద్రం, నవంబర్ 27 ప్రభాతవార్త :
పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చేయాలని ఎంపిడిఓ నారనాయణస్వామి తెలిపారు. కమ్మువారిపల్లె, ఎలకపల్లెల్లో సోమవారం జరిగిన సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం పేదలకు అందేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక తెప్పోత్సవం



రామసముద్రం, నవంబర్ 27 ప్రభాతవార్త :
మండలంలోని చంద్రశేఖర్‌స్వామి ఆలయంలో ఘనంగా కార్తీకపౌర్ణమి సందర్బంగా కార్తీకతెప్పోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకుప్రజలు తండోప తండోలుగా వచ్చారు. అర్చకులు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామివారిని దర్శపంచేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు



పీలేరు, నవంబరు 27 ప్రభాతవార్తః పవిత్రమైన కార్తీకమాసంలో వెలిగించే దీపకాంతులు ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని , ఆపరమశివుడి ఆశీస్సులుప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజలకు వారి కుటుంబ సభ్యులకు తెదేపానియోజకవర్గఇన్‌చార్జినల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి కార్తీకపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## 29న డిగ్రీకళాశాలలో జాబ్‌మేళా

పీలేరు, నవంబరు 27 ప్రభాతవార్తః స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 29న జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో జాబ్ మేళా జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈజాబ్‌మేళాలకు హెట్రో డ్రగ్సు, నాయక్, ఆగ్రోస్ కంపెనీ ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. టెన్తు, ఇంటర్, డిగ్రీ చదివిన విద్యార్థులు పీజీలో కెమిస్ట్రీ చదివినవారు అర్హులన్నారు. వివరాలకు 9989796815 నెంబరును సంప్రదించాలన్నారు.

## సాయిబాబా ఆలయంలో దివ్య దర్శనం..

బి.కొత్తకోట, నవంబరు 27, ప్రభాతవార్త: బి.కొత్తకోట నగర పంచాయతీలోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో సాయిబాబా స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు దూప దీప నైవేద్యాలు సమర్పించి దీపాలంకరణ జరిగింది. అనంతరం ఆలయ ప్రాంగణంలో జ్వాలా దీపం వెలిగించి ఆ వెలుగులో శ్రీషిరిడీ సాయిబాబా స్వామి దివ్య దర్శనం కార్యక్రమం భక్తులను అలరించింది. ఈ సందర్బంగా వందలాదిగా భక్తులు హాజరై సాయిబాబా కీర్తనలు, స్తోత్రాలు గానం చేశారు.

## నూతన్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన కలెక్టర్



గాలివీడు, నవంబర్ 27(ప్రభాతవార్త): నేడు ప్రారంభించనున్న నూతన సబ్‌స్టేషన్‌ను జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ పరిశీలించారు. గాలివీడు మండల కేంద్రానికి సమీపంలోని కరిమిరెడ్డిగారిపల్లెకు సమీపంలో 132/33 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయింది. ఈ సబ్‌స్టేషన్‌ను నేడు ప్రారంబించనున్నారు. సోమవారం ట్రాన్స్‌కో అధికారులతో కలిసి కలెక్టర్ సబ్‌స్టేషన్ పరిశీలించి తగు సూచనలు, సలహాలను ఇచ్చారు. రైతులు ఎదుర్కొంటున్న లోఓల్టేజీ సమస్యను ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం ద్వారా కొంత వరకు తీరుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

## చిన్న ఓరంపాడు మీ భవిష్యత్తుకు మా గ్యారెంటీ
### - టీడీపీ నాయకుల ప్రచారం



ఓబులవారిపల్లె, నవంబరు 27, ప్రభాతవార్త: ఓబులవారిపల్లె మండలంలోని చిన్న ఓరంపాడు గ్రామంలో టీడీపీ నాయకులు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరాజు ఆధ్వర్యంలో మీ భవిష్యత్తుకు మా గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించి చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టో వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపిస్తేనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందన్నారు. అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజారంజక పాలన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌టీయూ సంబేపల్లె నూతన కార్యవర్గం ఎంపిక



సంబేపల్లె, నవంబరు 27, ప్రభాతవార్త: ఎస్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సోమవారం మండల నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేయడం జరిగింది. సంబేపల్లె మండల అధ్యక్షుడిగా కె.ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తిరుపాల్ నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే గౌరవాధ్యక్షులుగా గంగిరెడ్డిని, ఆర్థిక కార్యదర్శిగా రామకృష్ణారెడ్డిని ఎన్నుకున్నారు. ఏకోపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తమ మీద నమ్మకంతో తమకు ఈ పదవి ఇవ్వడం పట్ల ఎస్‌టీయూ సంఘం బలోపేతానికి మరింత బాధ్యతగా కృషి చేస్తామని నూతనంగా ఎన్నుకోబడిన వారు తెలిపారు. ఈ ఎన్నికలకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, అమరావతి, సుభాషిని, ధనుంజయరెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగేశ్వర నాయక్, శివారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయండి
### - రమేష్‌కుమార్‌రెడ్డికి సూచించిన లోకేష్




రాయచోటి, నవంబరు 27, ప్రభాతవార్త: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డికి సూచించారు. యువ గళం పాదయాత్ర రాజోలు నందు రమేష్‌కుమార్‌రెడ్డి నారా లోకేష్‌ను కలిసి సంఘీభావం తెలిపారు. వైసీపీ నాయకుల అవినీతి అరాచకాలు భూ ఆక్రమణలు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని రమేష్‌కుమార్‌రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఖాదర్‌బాషా, రూరల్ అధ్యక్షుడు మురికినాటి వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా అంబేద్కర్‌కు ఘన నివాళి



కడప వైద్యవిభాగం, నవంబరు 27, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా ఏపీ దళిత మిత్ర సంఘం ఆధ్వర్యంలో కడప నగరం అంబేద్కర్ నగర్‌లోని సంఘం కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఏపీ దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ త్యాగ ఫలితమే బడుగు, బలహీన వర్గాల జీవితాలు మారాయని ఆయన గొప్పదనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ దళిత మిత్ర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరయ్య, సరిత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు



కడప క్రైం, నవంబరు 27, ప్రభాతవార్త: కడప వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో హౌసింగ్ బోర్డు కాలనీ శ్రీకోదండ రామ స్వామి దేవాలయం ఆర్చి ఎదురుగా సోమవారం మధ్యాహ్నం తిరుపతి నుంచి కడపకు వస్తున్న ఆర్టీసీ నాన్‌స్టాప్ బస్సు ముందు వెళ్తున్న మోటారు బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు తీవ్రగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆర్టీసీ బస్సు డ్రైవరు, కండక్టర్ పరారయ్యారు. గాయపడ్డ వారిని స్థానికులు అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు



కడప క్రైం, నవంబరు 27, ప్రభాతవార్త: కడప నగరం జేఎంజే సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైనట్లు రిమ్స్ పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు కడప ఆలంఖాన్‌పల్లెకు చెందిన నారాయణ కడప కార్పొరేషన్‌లో డ్రైవరుగా పని చేస్తున్నాడు. ఒంటిమిట్టలో ఉన్న భార్య కోసం ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా జేఎంజే కళాశాల సమీపంలోని ఆటోనగర్ వద్ద లారీ ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించి కేసు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన మృకుండాశ్రమం

తెల్లవారుజామునుంచేబారులుతీరిన భక్తులు

ఒంటిమిట్టనవంబం27ప్రబాతవార్త: మండలంలోని కొత్తమాదవరం సమీపంలో వున్న మృకుండాశ్రమం భక్తులతో కిటకిటలాడింది.కార్తీ క మాసంరెండవ సోమవారం కావడంతో భక్తులతోఆలయం నిండిపోయింది.కార్తీ క పౌర్ణమి కావడతంతో తెల్లవారుజమునుంచే మహిళా లు ఆదిక సంఖ్యలో విచ్చేసి కార్తీక దీపాలు వెలిగించాలి వెకుకజామునుంచే భక్తులు బారులుతీరి స్వామి వారిని దర్శించేకున్నరు.కార్తీక పౌర్ణమి కావడంతోమహిళలలు ఆదిక సంఖ్యలో విచ్చేసి కార్తీక దీపాలను వెలింగించారు.ఆనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఆర్చకులు స్వామి వారికి ఆభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలంనుంచేకాకా జిల్లాలోని పలు ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నరు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయఆదికారులు తగిన చర్యలు తీసుకున్నరు. ఈసందర్భంగా భక్తులకు ఆన్న ప్రసాదాలు పంఫిణి చేశారు. ఈసందర్భంగా పోలీసులు ఆలయంవద్ద గట్టి బందోబస్తును ఏర్పటు చేశారు.

ఫోటోరైటప :

## యువగళం ప్రారంభంతో జగన్‌కు వణుకు
### - వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం ఆపలేరు
### - అమీర్‌బాబు, ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, మన్‌మోహన్‌రెడ్డి



కడప వైద్యవిభాగం, నవంబరు 27, ప్రభాతవార్త: యువగలం పాదయాత్ర తిరిగి ప్రారంభం కావడంతో సీఎం జగన్ వెన్నులో వణుకు పుట్టిందని టీడీపీ కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మన్‌మోహన్‌రెడ్డిలు అన్నారు. సోమవారం 40వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి అమూరిబాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, 42వ డివిజన్ ఇన్‌ఛార్జి అంబవరం రామాంజనేయరెడ్డి, న్యాయవాది లింగాల శివశంకర్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ జయరాంరెడ్డి, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, అరవ శివారెడ్డి, 47వ డివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, పల్లె సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పిచ్చయ్య, మాజీ ఎంపీటీసీ కుమారుడు మురళీ, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, తెదేపా కార్యకర్తలు, నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కారును ఢీకోన్న లారీ: ఇద్దరికి గాయాలు

ఒంటిమిట్ట నవంబర్27ప్రబాతవార్త:ఒంటిమిట్ట చెరువు కట్టపై సోమవారం మద్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి.చైన్నె నుండి వేంపల్లికి వెళుతున్న కారును కడప వైపునుంచి రాజంపేట వైపుకు వస్తున్న లారీ ఒంటిమ్టి చెరువు కట్టపై ఢీకోనింది.ఈసంఘటనలో కారు డ్రైవర్ సతీష్‌కుమార్‌కు, కారులో ప్రయానిస్తున్నలక్ష్మమయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని కడప లోని ప్రవేటు ఆసుపత్రికి తరలించారు ఈ మేరకు పోలీసులు కేసును నమెదు చేశారు.

## రాజంపేటకే గర్వకారణం గిరిధర్
### ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



రాజంపేట అర్బన్, నవంబరు 27 ప్రభాతవార్త చిత్రకళ పట్ల ఆసక్తి.. సృజనతో విభిన్న పెయింటింగ్‌లతో ప్రతిభ చూపుతున్న ఆర్టిస్ట్ నాయిని గిరిధర్ రాజంపేటకే గర్వకారణమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాంధీ మె మోరియల్ క్లబ్‌లో గిరిధర్ పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. దివంగత సిఎం రాజశేఖర్‌రెడ్డి తన సతీమణి విజయలక్ష్మీతితో కలిసి యువనేతగా ఉన్నప్పుడు గేసిన పెయింటింగ్ కళ్లకు కట్టినట్లు ఉందని కొనియాడారు. గంగాహారతి ఇస్తున్న మోడి పెయింటింగ్ అద్భుతంగా ఉందన్నారు. యువతను ఆకట్టుకునేలా గ్రమీణ ప్రాంతాల్లో పేదల జీవన స్థితిగతులు, వృద్ధాప్యంలో భార్య భర్తలు కలిసి ఒకరికొకరు తోడుగా నడిచే చిత్రం ఎంతో బాగుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తంబెల వేణుగోపాల్‌రెడ్డి, బిసి నేతలు జ్యోతీశ్వరబాబు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ ఈశ్వరయ్య, వైసిపి నేతలు కసిరెడ్డి చిన్నా, ముక్కా విజయ్‌కుమార్‌రెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు నాగా చంద్రశేఖర్‌రెడ్డి, పోలి మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లం డిస్కాన్..



మైదుకూరు నవంబర్ 27, ప్రభాత వార్త వాసవి క్లబ్ నూతన గవర్నర్ గా ఎన్నికైన వెంకటేశ్వరరావు ఆదివారము మైదుకూరు ఎస్ సి సి ఆర్ కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు త్రివేది గోపాల్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సేవాగుణం కలవారని తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటూనే పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న దానగుణం కలవారన్నారు. వాసవి క్లబ్బులో చేరి సేవ కార్యక్రమాలలో ప్రపంచంలోని 23 దేశాలలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో ముందు ఉండాలని కోరారు. ఏడాది పాటు గవర్నర్ పదవిలో ఉన్న తల్లం సుధాకర్ ఉమ్మడి కడప, అన్నమయ్య, అనంతపురం, పుట్టపర్తి జిల్లాలలో అనేక నూతన వాసవి క్లబ్బులు ఏర్పాటు చేసి కుల మతాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు చేయడం గర్వించదగ్గ విషయం అంటూ సత్కరించారు. అలాగే 2024 సంవత్సరమునకు గాను నూతన గవర్నర్ గా పుట్టపర్తికి చెందిన సి. వెంకటేశ్వరరావును నియమించి ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం మనకు చెందిన డైరెక్టర్ తులసి స్వప్న,పరిశీలకురాలిగా వ్యవహారించారు.

## చంద్రబాబు పాలనలో నే అభివృద్ధి సంక్షేమం



ప్రొద్దుటూరు నవంబర్ 27 ప్రభాతవార్త రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం చంద్రబాబు పాలనలోనే సాధ్యమని టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి సతీమణి మౌనిక రెడ్డి సోదరి హరిత రెడ్డిలు పేర్కొన్నారు సోమవారం ప్రొద్దుటూరు మండలం పెద్ద శెట్టి పల్లె పంచాయతీ కొత్తపేట గ్రామంలో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజాసంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి భాస్కర్ రెడ్డి, ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, నరసింహారెడ్డి, హుస్సేన్ రెడ్డి,నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి( బుజ్జన్న ) వెంకట సుబ్బారెడ్డి, మస్తాన్ రెడ్డిచంద్రారెడ్డి, రవీంద్రానాథ్ రెడ్డి,అశోక్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి వెంకట సుబ్బారెడ్డి, బాబయ్య, వార్డు మెంబర్ శ్రీనివాసులు, స్రవంతి, మధుసూదన్ , యూనిట్ ఇంచార్జ్ మల్లికార్జున్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నాగరాజు, షరీఫ్, సూర్యనారాయణ, అబ్దుల్లా, మెల్లేష్, మోహన్ రెడ్డి, వెంగల్ రెడ్డి, మల్లికార్జున, కృష్ణారెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి , బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, పట్నం మా భాష, పొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, తమ్మిశెట్టి సురేంద్ర, పెన్నా నగర్ మాజీద్,మధుబాబు, కమాల్ బాషా, ఆచార్య కాలనీ మార్తల ప్రతాపరెడ్డి, సుబ్రహ్మణ్యం, చౌటపల్లి శివ నరసింహులు, టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రైవేటు ట్రావెల్స్ అధిక ధరలపై కలెక్టర్ కు ఫిర్యాదు



ప్రొద్దుటూరు నవంబర్ 27 ప్రభాతవార్త ప్రొద్దుటూరు పట్టణం లోని ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం నిర్వహిస్తున్న బస్సులలో టిక్కెట్ ధరలు అధికంగా వసూలు చేస్తున్నారని తక్షణమే ప్రైవేట్ ట్రావెల్స్ నిలువు దోపిడీని అరికట్టాలని తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి జియా ఉద్దీన్, జిల్ల అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరాం, జిల్లా కార్యదర్శి ఎమ్మనూరు ఆంజనేయులు, తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాచమల్లు భూమి పూజ

ప్రొద్దుటూరు నవంబర్ 27 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 17వ వార్డులో 35 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు మురుగునీటి కాలువలు నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఇప్పటికే దాదాపు 100 కోట్లతో సిసి రోడ్లు కాలువలు ఏర్పాటు చేస్తామని పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్య అధిగమించామని పట్టణంలో ఎక్కడ రోడ్డు కాలువలు లేకపోయినా స్థానిక కౌన్సిలర్ దృష్టికి కానీ చైర్ పర్సన్ మరియు తన దృష్టికి గాని తెచ్చినా తక్షణమే పరిశీలించి సమస్యకు పరిష్కారం చేస్తామన్నారు. ప్రొద్దుటూరు పురపాలక సంఘం చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తుత పాలకమండలిలో జరగడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వార్డు కౌన్సిలర్ చింతకుంట సరితా రెడ్డి, 16వ వార్డు ఇంచార్జ్ శ్రీనివాసులు రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర విజయవంతం
### కావాలని అయ్యప్ప ఆలయంలో నరహరి పూజలు




రాజంపేట అర్బన్, నవంబరు 27 ప్రభాతవార్త యువగళం పాదయాత్ర విజయవంతం కవాలని రాజంపేట నియోజకవర్గ టిడిపి నేత గంటా నరహరి సోమవారం జాతీయ రహదారిలోని అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గం గంటా నరహరిని ఆలయ సాంప్రదాయ ప్రకారం ఘనంగా సన్మానించింది. అయ్యప్ప ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని నరహరి హామీ ఇచ్చారు. అయ్యప్ప ఆలయంలోనే టిడిపి మండల గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్యానాయుడు జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు పాల ప్రకాష్, గౌరవాధ్యక్షులు చంద్రమౌళి, ఆలయ గురుస్వామి నాగరాజు, కార్యనిర్వాహక కమిటి ప్రతినిధులు ఆదినారాయణ, దాము ఆచారి, ఎం.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌ను కలిసిన జగన్‌రాజు




రాజంపేట అర్బన్, నవంబరు 27 ప్రభాతవార్త యువగళం పాదయాత్ర పునఃప్రారంభించిన తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను రాజోలు నియోజకవర్గంలో పార్టీ అన్నమయ్యజిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులను లోకేష్‌కు వివరించారు. జిల్లాలో పార్టీ కార్యక్రమాలను తెలియజేశారు. ఈ సందర్భంగా లోకేష్ జిల్లావ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలను నేతలందరితో సమన్వయం చేసుకుంటూ మరింత విస్తృతంగా చేపట్టాలని జగన్‌రాజుకు సూచించారు. పాదయాత్ర ప్రారంభమవుతున్న సందర్భంగా లోకేష్‌కు జగన్‌రాజు శుభాకాంక్షలు తెలిపారు.

## చిట్వేలి - రైల్వేకోడూరు డబుల్ రోడ్డుకు నిధులు మంజూరు
### వెంటనే ప్రారంభం కానున్న రోడ్డు పనులు
### మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి



చిట్వేలి, నవంబరు 27 ప్రభాతవార్త చిట్వేలి - రైల్వేకోడూరు డబుల్‌రోడ్డు విస్తరణకు 35.30 కోట్ల నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఒను విడుదల చేసినట్లు వైసిపి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. సోమవారం పాత్రికేయులతో మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభుత్వాలు మారినా ఈ రోడ్డు దుస్థితి మారలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఈ రోడ్డుకు మహర్దశ పట్టిందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ప్రజల కల సిఎం జగన్‌తో సాకారం అయ్యిందన్నారు. మండల ప్రజల ఆకాంక్ష తీరుతున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేస్తూ జిఒ విడుదల చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, కృషి చేసిన ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులకు చెవ్వు శ్రీనివాసులరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాణ్యమైన వైద్యసేవలకు హెల్త్‌కార్డు కీలకం
### డాక్టర్ కెడి వరప్రసాద్



చిట్వేలి, నవంబరు 27 ప్రభాతవార్త పశువుల్లో నాణ్యమైన వైద్యసేవలు పొందాలంటే హెల్త్‌కార్డు కీలకం అని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కెడి ప్రసాద్ అన్నారు. సోమవారం చిట్వేలి మండలం తిమ్మయగారిపల్లె సర్పంచ్ ప్రసన్నకుమారి సహకారంతో తిమ్మయ్యగారిపల్లె రైతుభరోసా కేంద్రం పరిధిలోని తిమ్మయ్యగారిపల్లె గ్రామం, ఎస్‌సి కాలనీల్లో చిల్లావాండ్లపల్లి గ్రామం, ఎస్‌సి కాలనీలో పశు ఆరోగ్య కార్డుల పంపిణీ డాక్టర్ కెడి వరప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా పశువులకు అత్యవసర మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక గోపాలమిత్ర నరసింహులు, సహచర గోపాలమిత్రలు సుబ్బయ్య, శివప్రసాద్‌తో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరువురి సుబ్బయ్య, కొరముట్ల ఈశ్వరయ్య, మల్లారపు సంపూర్ణ, కంటి సంపూర్ణ, జోరోపల్లె హరిబాబు, ఇరువురి లక్షుమ్మ, ఎసురు ఆదెమ్మ, పందికాళ్ళ సుభద్రమ్మ, గుర్రంపాటి శివయ్య, అద్భుతకుమార్, జంగా నరసింహులు తదితరులు కార్డులు అందుకున్నారు. తిమ్మయ్యగారిపల్లె రైతుభరోసా కేంద్ర పరిధిలో మొత్తం 50 కార్డులు ఈ సందర్భంగా పంపిణీ చేసినట్లు గోపాలమిత్ర నరసింహులు తెలిపారు.

## 700 మంది భక్తులకు అల్పాహార విందు ఏర్పాటు చేసిన షంషేర్



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 27 ప్రభాతవార్త కార్తీక మాసాన్ని పురస్కరించుకుని రైల్వేకోడూరు పట్టణానికి చెందిన బిస్మిల్లా బిర్యాని సెంటర్ అధినేత శివాలయంలో సోమవారం 700 మంది భక్తులకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఆలయ కమిటి ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులకు ఉచితంగా షంషేర్ అల్పాహార విందును ఏర్పాటు చేసి భక్తిని చాటుకున్నారు.

## ఘనంగా కార్తీక మాసోత్సవం విరివిగా పాల్గొన్న భక్తులు



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 27 ప్రభాతవార్త రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీ భుజంగేశ్వర దేవాలయంలో సోమవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఘనంగా ఆలయకమిటి ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు ఏర్పాట్లను చేశారు. సోమవారం తెల్లవారుజామునుండే భక్తులు భారీగా విచ్చేసి స్వామివారి పూజల్లో పాల్గొన్నారు. ఆలయం చుట్టూ భారీగా విద్యుత్ అలంకరణ చేసి దేవాలయాన్ని సుందరంగా చేశారు. అదేవిధంగా సోమవారం వర్షంలో కూడా భక్తులు శివాలయంలో శివనామస్మరణతోభక్తులసందడికిటకిటలాడింది. ముఖ్యంగా దేవాలయాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దడంలో ఛైర్మన్ పోకల సుబ్బరాయుడును వచ్చిన భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట శివసాయి, పట్టణానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.-న్నారు.

## చల్లా రాజన్న ఆధ్వర్యంలో
### కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్న ప్రసాదం



ప్రొద్దుటూరు నవంబర్ 27 ప్రభాతవార్త కార్తీక పౌర్ణమి సందర్భంగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చెల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న శ్రీశ్రీశ్రీ చిన్నమ్మ తల్లి పెద్దమ్మ తల్లి దేవాలయం అన్న ప్రసాదం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున పట్టణంలో చల్లా రాజగోపాల్ అన్నదాన కార్యక్రమం వస్తున్న పద్ధతి తెలిసిందే. భాగంగా పవిత్రమైన కార్తీక మాసంలో పౌర్ణమి రోజున అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీనివాసులు తెలిపారు పట్టణంలోని పాదచారులకు నిరాశ్రయులకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. భవిష్యత్తులో చల్లా రాజగోపాల్ మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించేలా శక్తులు ప్రసాదించాలని ఆయన భగవంతుడిని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ నల్లం రవిశంకర్ బోడె ప్రసాద్ శివ యేసునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.